रजिस्ट्री सं डी - २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

Price : Rs. : 40.00 Paise
మూల్యము : రూ. 40.00 పైసలు

सत्यमेव जयते

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं. १ | नई दिल्ली | सोमवार | २३ आगस्ठ , २००४ | ७ निजा सावण | खंण्ड १३ |
| No. 1 | New Delhi | Monday | 23rd August, 2004 | 7 Nija Sravan | Vol. 13 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 23 ఆగస్టు 2004 | 7 నిజ శ్రావణం | సంపుటము 13 |

## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

**New Delhi, 26th August, 2002 / 3rd Sravana 1924 Saka**

**New Delhi, 1st April, 2003 / 30th Phalguna 1925 Saka**

The Translations in Telugu of the following namely :-

(1) The Provisions of the Panchayats (Extension to the Scheduled Areas) Act, 1996 (Act 40 of 1996); (2) The Powers of Attorney Act, 1882 (Act 7 of 1882); (3) The working Journalists (Fixation of Rates of Wages) Act, 1958 (Act 29 of 1958); (4) The Industrial Employment (Standing Orders) Act, 1946 (Act 20 of 1946); (5) The Seeds Act, 1966 (Act 54 of 1966) and (6) The Wild Birds and Animals Protection Act, 1912 (Act 8 of 1912) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) పంచాయతీల నిబంధనల (అనుసూచిత ప్రాంతములకు విస్తరణ) చట్టము, 1996 (1996 లోని 40 వ చట్టము); (2) ముఖ్తార్‌నామా చట్టము, 1882 (1882 లోని 7వ చట్టము); (3) వర్కింగు జర్నలిస్టుల (వేతన రేట్ల నియతీకరణ) చట్టము, 1958 (1958 లోని 29వ చట్టము); (4) పారిశ్రామిక ఉద్యోగ (స్థాయీ ఉత్తరువుల) చట్టము, 1946 (1946 లోని 20వ చట్టము); (5) విత్తనముల చట్టము, 1966 (1966 లోని 54వ చట్టము) మరియు (6) వన్య పక్షులు మరియు జంతువుల సంరక్షణ చట్టము, 1912 (1912 లోని 8వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50 వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు, భావించవలెను.

# పంచాయతీల నిబంధనల (అనుసూచిత ప్రాంతములకు విస్తరణ) చట్టము, 1996

## (1996 లోని 40వ చట్టము)

(1996 డిసెంబరు, 24)

**సంవిధానములో భాగము 9 లోని పంచాయతీలకు సంబంధించిన నిబంధనలను అనుసూచిత ప్రాంతములకు విస్తరింపజేయు నిబంధించుటకైన చట్టము**

భారత గణరాజ్యము యొక్క నలుబది ఏడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. ఈ చట్టమును పంచాయతీల నిబంధనలు (అనుసూచిత ప్రాంతములకు విస్తరణ) చట్టము, 1996 అని పేర్కొనవచ్చును. సంక్షిప్తనామము.

2. ఈ చట్టములో, సందర్భమును బట్టి అర్థము వేరు విధముగా ఉన్ననే తప్ప - నిర్వచనములు.
- "అనుసూచిత ప్రాంతములు" అనగా సంవిధానములోని 244వ అనుచ్ఛేదపు ఖండము (1)లో పేర్కొనబడిన అనుసూచిత ప్రాంతములు అని అర్థము.

3. సంవిధానములో భాగము 9 లోని పంచాయతీలకు సంబంధించిన నిబంధనలు 4వ పరిచ్ఛేదములో నిబంధింపబడిన మినహాయింపులకు మరియు మార్పులకు లోబడి అనుసూచిత ప్రాంతములకు ఇందుమూలముగా విస్తరింపజేయబడినవి. సంవిధానములోని భాగము 9ని విస్తరింపజేయుట.

4. సంవిధానములో భాగము 9 క్రింద ఏమి ఉన్నప్పటికిని, రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది ఏదేని అంశమునకు అసంగతముగా ఉండు శాసనమును, ఆ భాగము క్రింద చేయరాదు, అదేదనగా:- సంవిధానములోని భాగము 9లోని మినహాయింపులు మరియు మార్పులు.

(ఎ) పంచాయతీలపై చేయవలసియుండు రాష్ట్ర శాసనము, రివాజైన న్యాయమునకు సాంఘిక మరియు మతాచరణలకు, మరియు సామూహిక వనరుల సాంప్రదాయిక నిర్వహణాచరణలకు అనుగుణముగా ఉండవలెను;

(బి) ఒక గ్రామము సాధారణముగా ఒక కమ్యూనిటీ వారి నివాస స్థానముల సముదాయము లేదా ఒక శివారు గ్రామము లేదా శివారు గ్రామముల సముదాయముతో కూడియుండి దాని వ్యవహారములను సంప్రదాయములు, ఆచారముల ననుసరించి నిర్వహించుచుండవలెను;

(సి) ప్రతి గ్రామమునకు ఒక గ్రామసభ ఉండవలెను; అది గ్రామ స్థాయిలోని పంచాయతీ కొరకైన ఓటర్ల జాబితాలోని పేర్లు గల వ్యక్తులతో ఏర్పాటు చేయబడవలెను;

(డి) ప్రతి గ్రామ సభ గ్రామములోని ప్రజల సాంప్రదాయములు మరియు ఆచారములను, వారి సాంస్కృతిక విలక్షణతను, సామాజిక వనరులను, వివాదములను పరిష్కరించు ఆచారపూర్వకమైన పద్ధతిని సంరక్షించి పరిరక్షించుటకు సమర్థత కలిగివుండవలెను;

(ఇ) ప్రతి గ్రామసభ,-

(i) గ్రామస్థాయిలోని పంచాయతీ సాంఘిక మరియు ఆర్థికాభివృద్ధి నిమిత్తము ప్రణాళికలను కార్యక్రమాలను మరియు ప్రాజెక్టులను చేపట్టుటకు ముందు అట్టి ప్రణాళికలు, కార్యక్రమాలు మరియు ప్రాజెక్టులను ఆమోదించవలెను;

(ii) పేదరికమును తొలగించుట మరియు తదితర కార్యక్రమాల క్రింద లబ్ధిదారులగు వ్యక్తులను గుర్తించు లేదా ఎంపిక చేయు బాధ్యత వహించవలెను;

(ఎఫ్) గ్రామస్థాయిలోని ప్రతి పంచాయతీ ఖండము (ఇ) క్రింద పేర్కొనబడిన ప్రణాళికలు; కార్యక్రమాలు మరియు ప్రాజెక్టుల కొరకు ఆ పంచాయతీచే వినియోగించుకొనబడిన నిధులకు సంబంధించి వినియోగ ధ్రువపత్రమును గ్రామసభ నుండి పొందవలెను;

(జి) ప్రతి పంచాయతీలోని అనుసూచిత ప్రాంతములలో స్థానముల రిజర్వేషను, ఆ పంచాయతీ సంవిధానములోని భాగము-9 క్రింద రిజర్వేషను కల్పించవలెనని ప్రతిపాదించబడిన వర్గముల వారి జనాభా యొక్క దామాషాను అనుసరించి ఉండవలెను:

అయితే, అనుసూచిత జనజాతుల కొరకు చేయు స్థానముల రిజర్వేషను, మొత్తము స్థానముల సంఖ్యలో సగము కంటె తక్కువ ఉండరాదు;

అంతేగాక, అన్ని స్థాయిలలోని పంచాయతీ చెయిర్-పర్సన్ల స్థానములన్నింటిని అనుసూచిత జనజాతులకు రిజర్వు చేయవలెను;

(హెచ్) మధ్యమస్థాయి పంచాయతీలోగాని, జిల్లా స్థాయి పంచాయతీలోగాని ప్రాతినిధ్యములేనట్టి అనుసూచిత జనజాతులకు చెందిన వ్యక్తులను రాజ్య ప్రభుత్వము నామనిర్దేశము చేయవచ్చును:

అయితే, అట్టి నామనిర్దేశము ఆ పంచాయతీలో ఎన్నుకొనబడు మొత్తము సభ్యులలో పదవ వంతుకు మించరాదు.

(ఐ) అభివృద్ధి ప్రాజెక్టుల నిమిత్తము అనుసూచిత ప్రాంతములలో భూమిని ఆర్జించుటకు ముందు, మరియు అనుసూచిత ప్రాంతములలో అట్టి ప్రాజెక్టుల వలన నష్టపోయిన వారికి తిరిగి స్థిర నివాసము లేదా పునరావాసము కల్పించుటకు ముందు గ్రామసభను లేదా సముచితమైన స్థాయిలలో పంచాయతీలను సంప్రదించవలెను. అనుసూచిత ప్రాంతములలో ప్రాజెక్టుల అసలైన ప్రణాళికను మరియు అమలును రాజ్య స్థాయిలో సమన్వయపరచవలెను;

(జె) అనుసూచిత ప్రాంతములలోని చిన్నతరహా నీటి నికాయముల ప్రణాళిక మరియు నిర్వహణలను సముచిత స్థాయిలోని పంచాయతీలకు అప్పగించవలెను;

(కె) అనుసూచిత ప్రాంతములలో చిన్నతరహా ఖనిజముల అన్వేషణకు లైసెన్సులను లేదా గనుల త్రవ్వకాలకు లీజులను మంజూరు చేయుటకు, ముందుగా గ్రామసభ లేదా సముచిత స్థాయిలో పంచాయతీల సిఫారసులను పొందుట ఆదేశకము చేయబడవలెను;

(ఎల్) వేలము ద్వారా చిన్నతరహా ఖనిజముల వెలికితీతకు రాయితీల మంజూరు చేయుటకు గ్రామసభ లేదా సముచిత స్థాయిలో పంచాయతీల యొక్క పూర్వ సిఫార్సులు పొందుట ఆదేశకము చేయబడవలెను;

(ఎమ్) అనుసూచిత ప్రాంతములలోని పంచాయతీలు స్వయంపాలిత సంస్థలుగా పనిచేయుటకు వీలుగా అవసరమగునట్టి అధికారములను మరియు ప్రాధికారమును ఇచ్చుటలో రాజ్య శాసనమండలి సముచిత స్థాయిలోని పంచాయతీలకు మరియు గ్రామసభకు నిర్దిష్టముగా ఈ క్రింది అధికారములు ఉండునట్లు చూడవలెను,-

(i) ఏదేని మత్తు పదార్థము యొక్క అమ్మకమును, వినియోగమును నిషేధించుటను లేక క్రమబద్ధము చేయుటను లేక పరిమితము చేయుటను అమలుపరచు అధికారము;

(ii) చిన్నతరహా అటవీ ఉత్పత్తులపై యాజమాన్యం;

(iii) అనుసూచిత ప్రాంతములలోని భూమిని అన్యాక్రాంతము చేయుటను నివారించు అధికారము మరియు ఒక అనుసూచిత జనజాతికి చెందిన ఏదేని భూమి, శాసన విరుద్ధముగా అన్యాక్రాంతమైనపుడు అట్టి భూమిని ఆ జనజాతికి తిరిగి అప్పగించుటకై సముచిత చర్య తీసుకొను అధికారము;

(iv) ఏ పేరుతో పిలువబడినప్పటికి గ్రామ మార్కెట్లను నిర్వహించు అధికారము;

(v) అనుసూచిత జనజాతి సభ్యులకు డబ్బు అప్పు ఇచ్చుటను నియంత్రించు అధికారము;

(vi) అన్ని సాంఘిక రంగములలోని సంస్థలు మరియు నిర్వాహకులపై నియంత్రణాధికారము;

(vii) స్థానిక ప్రణాళికలపైన గిరిజన ఉప-ప్రణాళికలతో సహా అట్టి ప్రణాళికల వనరులపైన నియంత్రణాధికారము;

(యన్) పంచాయతీలు, స్వయంపాలిత సంస్థలుగా పనిచేయుటకు వీలుగా అట్టి పంచాయతీలకు అవసరమైన అధికారములను మరియు ప్రాధికారమును ఇచ్చుచున్న రాజ్య శాసనములు ఉన్నత స్థాయిలోని పంచాయతీలు, క్రింది స్థాయిలోని ఏదేని పంచాయతీ యొక్క లేదా గ్రామసభ యొక్క అధికారములను మరియు ప్రాధికారమును గైకొనకుండునట్టి పరిరక్షణలను కలిగివుండవలెను:

(ఓ) అనుసూచిత ప్రాంతములలో జిల్లా స్థాయిలోని పంచాయతీలలో పరిపాలనాపరమైన ఏర్పాటులు రూపొందించునప్పుడు రాజ్య శాసనమండలి సంవిధానము లోని ఆరవ అనుసూచి యొక్క విధానమును అనుసరించుటకు ప్రయత్నించవలెను.

ప్రస్తుతమున్న శాసనములు మరియు పంచాయతీలు కొనసాగుట.

5. ఈ చట్టము ద్వారా చేయబడిన మినహాయింపులు మరియు మార్పులతో సంవిధానములోని భాగము-9లో ఏమున్నప్పటికిని ఈ చట్టము రాష్ట్రపతి ఆమోదము పొందు తేదీకి అవ్యవహితపూర్వము అనుసూచిత ప్రాంతములలో అమలునందున్న పంచాయతీలకు చెందినట్టి భాగము-9 లోని నిబంధనలకు అసంగతముగా ఉన్నట్టి ఏదేని శాసనములోని ఏదేని నిబంధన, సమర్థత గలిగిన శాసనమండలిచే లేదా ఇతర సమర్థ ప్రాధికారిచే సవరించబడునంతవరకు లేదా రద్దు చేయబడునంతవరకు, లేక ఈ చట్టము రాష్ట్రపతి ఆమోదము పొందిన తేదీ నుండి ఒక సంవత్సరము ముగియునంతవరకు అట్టి మినహాయింపులు మరియు మార్పులతో అమలు కలిగియుండును:

అయితే, అట్టి తేదీకి అవ్యవహితపూర్వము అస్తిత్వములో ఉన్నట్టి పంచాయతీలన్నియు ఆ రాజ్య శాసనసభచే లేదా ఒక రాజ్యమునకు విధాన పరిషత్తు ఉన్నచో ఆ రాజ్యపు ఉభయ సదనములు తీర్మానము ద్వారా విఘటన చేసిననే తప్ప వాటి కాలావధి ముగియునంతవరకు కొనసాగవలెను.